# తూర్పు పడమర

## పాలెపు బుచ్చిరాజు

రెండు విభిన్న దృక్పథాలు, మనస్తత్వాలు. ఇలా ఒకదాని కొకటి సరిపడని వాటిని తూర్పుపడమరలతో పోలుస్తారు. సూర్యుడుదయించే దిశ అంటే తూర్పుగా ఉన్నవన్నీ తూర్పుదేశాలు. అస్తమించే పడమటిదిశ నున్నవన్నీ పశ్చిమదేశాలు, వాటికీ, వీటికీ తూర్పుకి, పడమరకీ ఉన్నంత తేడా ఉంటుంది మరి. వారి సంప్రదాయం, సంస్కృతీ వేరు, వీరివి వేరు. తూర్పు దేశాల వారికి వేలకొద్దీ సంవత్సరాల చరిత్ర ఉంది. ఒకప్పుడు వారు సంపన్నంగా ఉండేవారు. తాతల నాడు నేతులు తాగారంటారే! అలాగ.

ఇప్పటి సంగతి అడగొద్దు, ప్రస్తుతం పశ్చిమదేశాల వారు బాగా నాగరికులుగా చెలామణీ అయిపోతున్నారు. వారి దేశాలిప్పుడెంతో పురోభివృద్ధిని సాధించాయి. తూర్పుదేశాల నుంచి తెలివైన బుర్రలన్నీ ఎగుమతి అయిపోయి పశ్చిమ దేశాల స్థాయి పెరగడానికి దోహదం చేస్తున్నాయని తూర్పువారంతా 'లబోదిబో'మంటున్నారు. పశ్చిమ దేశాల వాళ్ల మతం వేరు. నీతి, నియమాలకి వాళ్లు నిర్ణయించుకున్న హద్దులు వేరు. మరి తూర్పు వాళ్ల కవి సరిపడవు. ఇలా ఆలోచిస్తూ పోతే 'అబ్బో! తూర్పు పడమర కింత కథ వుందా!' అనిపిస్తుంది.

నేనూ అలాగే అనుకునేవాడిని. ఈ మధ్యకాలంవరకూ. అంటే నేను రాజుని కలుసుకోనంతవరకు. రాజుని కలుసుకున్నాక నా ఆలోచనల విషయంలో కష్టాల్లో పడ్డాను నేను. ఎందుకంటే ముందు మనం అనుకున్నదానికి పూర్తిగా వ్యతిరేకం రాజు. ఈ తూర్పూ పడమరా అంతా వట్టి బూటకం అంటాడు.

"ఏమిటండీ ఈ తూర్పు పడమరలు? ఎక్కడున్నాయవి? మనకి పడమరగా ఉన్న ఆఫ్రికా, అమెరికాకి తూర్పున ఉంది కదా! అది తూర్పా? పడమరా? తూర్పు దేశమైన మనదేశంలోనే చెన్నై ముంబైలు తూర్పూపడమరా కదా! అంతెందుకు? మన రాష్ట్రంలోనే తూర్పుగోదావరికి పైగా ఉన్న కొన్ని ప్రాంతాల వాళ్లని మనం తూర్పు వాళ్లంటాం. తూర్పు

ఆవకాయ ఎండబెట్టి పెడతారు. మహా చెడ్డరుచి. ఇంకా దగ్గరకొస్తే చూడండి నేనే తూర్పుకెదురుగా నిలబడితే నా ముఖం తూర్పయితే వీపు పడమర అవుతుంది. ఇలా తర్కించుకుంటూపోతే తూర్పూపడమర హుళక్కి" ఇలా సాగుతుంది రాజు వాదన.

000

రాజు పుట్టిన ఊరు గునుపూడి అసలు సిసలైన పల్లెటూరే అయినా శుద్ధ పాడ్యమినాడు పుట్టాడేమో, శుక్ల పక్ష చంద్రుడిలాగే రోజు రోజూకీ కళలు పెరిగిపోయి, కొన్ని వసంతాలయ్యాక ఓ పౌర్ణమి నాడు న్యూయార్క్‌లో తేలాడు. ముందుగా పై చదువులకోసం వెళ్లి, ఉద్యోగంలోకి మారి, దరిమిలా వ్యాపారంలో స్థిరపడ్డాడు అక్కడే. వ్యాపార రీత్యా గ్లోబంతా తిరిగాడు. అంత అనుభవం ఉన్నవాడు అబద్ధం చెప్పడనే ధైర్యంతోనే వాడు చెప్పేవన్నీ నమ్ముతూ వచ్చాను నేను.

రాజుతో పరిచయం పూర్తిగా పెరగకముందు నాకు పశ్చిమదేశాల వాళ్లంటే అదొకలాంటి భావన ఉండేది. అది చాలావరకు చెప్పుడు మాటలు, మనం దిగుమతి చేసుకునే సినిమాల ప్రభావం.



సెక్సు విషయంలో మన అలవాట్లు మనవి. అదీ పవిత్రమైన సృష్టి కార్యం అని మనం అనుకుంటే కేవలం అదొక భౌతికమైన అవసరం మాత్రమే అని వారి దృక్పథం. మనం కుటుంబ వ్యవస్థలో ఒకళ్లమీద ఒకళ్లం ఆధారపడి బతుకుతాం. వారి పిల్లలు వయసురాగానే స్వతంత్రులౌతారు. ఏ వ్యవస్థలోనైనా మంచీ, చెడూ పడుగూ పేకలా ఉండనే ఉంటాయి మగువా, మధు సేవా, మాంస భక్షణంలాంటివి ఇక్కడా ఉన్నాయి, అక్కడా ఉన్నాయి. కనుక ఈ విషయాల్లో ఒకళ్లనొకళ్లు తప్పుపట్టి ప్రయోజనం లేదు. ఇలా ఎడా, పెడా వాయించేశాడు.

అక్కడి ఆడాళ్లు వళ్లు దాచుకోడం తెలియక సహానికి తక్కువే బట్టలేసుకుంటారనీ, చెమట పట్టదు గనక వాళ్లు స్నానం చేసే అవసరం లేదనీ, మొహం కడుక్కోడానికి టైము లేదు కనుక, నోరు కంపు కొట్టకుండా చాక్లెట్లు నమిలేస్తారనీ, పరస్పరాభిమానాలూ, అనురాగాలూ, ఆత్మీయత దగ్గర బంధువుల్లో కూడా శూన్యమనీ, ఆడాళ్లు రోజుకో మొగుణ్ణి మార్చేస్తారనీ, దేశాధ్యక్షుడి దగ్గర్నుంచి, ఒక్తి దెబ్బగాడివరకూ సెక్సంటే చాలా తేలిక అనీ, ఇలాంటి అభిప్రాయాలు నా మనసులో గాఢంగా నాటుకుపోయాయి.



ఓనాడు ఈ విషయమై ప్రస్తావించాను రాజుతో. దానితో వాడు రెచ్చిపోయి, నా అభిప్రాయాల్ని, తాంత్రపాపారాయుడి కత్తిలాంటి వాదనతో ఖండించి పారేశాడు. అప్పటి రాజు ఆవేశం చూస్తుంటే "పులి! పులి! పడమటి పులి!" అని అరుస్తున్నాడనిపించింది. అదంతా వట్టి అబద్ధమనీ, వాళ్లకీ బంధుత్వాలూ, మర్యాదలూ ఉన్నాయనీ, అక్కడి వాతావరణానికీ, సమాజానికీ తగ్గట్టుగా వాటికి అవధులున్నాయనీ వాదించాడు. ఆడాళ్లు అలా మనుషుల్ని రెచ్చగొట్టేలా బట్టలేసుకుంటారంటే అది వారి ఆచారమనీ, అక్కడి వాళ్లెవరూ తప్పు పట్టరనీ వివరించాడు. సెక్సు విషయంలో మన అలవాట్లు మనవి. అది పవిత్రమైన సృష్టి కార్యం అని మనం అనుకుంటే కేవలం అదొక భౌతికమైన అవసరం మాత్రమే అని వారి దృక్పథం. మనం కుటుంబ వ్యవస్థలో ఒకళ్లమీద ఒకళ్లం ఆధారపడి బతుకుతాం. వారి పిల్లలు వయసురాగానే స్వతంత్రులౌతారు. ఏ వ్యవస్థలోనైనా మంచీ, చెడూ పడుగూపేకలా ఉండనే ఉంటాయి మగువా, మధుసేవా, మాంస భక్షణంలాంటివి ఇక్కడా ఉన్నాయి, అక్కడా ఉన్నాయి. కనుక ఈ విషయాల్లో ఒకళ్లనొకళ్లు తప్పుపట్టి ప్రయోజనం లేదు. ఇలా ఎడా, పెడా వాయించేశాడు.

రాజు అభిప్రాయాలు కేవలం లెక్చర్లు దంచడం వరకే పరిమితం కాదని కూడా, అతన్ని బాగా ఎరిగినవారు అంగీకరిస్తారు. అతను జీవితంలో ఎన్నో ప్రయోగాలు చేశాడు. సఫలీకృతుడయ్యాడు కూడా! భారత్‌లో ఉన్నంతవరకు భారతీయుడుగానే ఉన్నా, అమెరికాలో అమెరికన్ లాగా, ఇంగ్లండ్‌లో ఇంగ్లీషువాడిలాగా ఉండ గలగడం నేర్చుకున్నాడు. అదీ అతని జీవితంలో విశేష విషయం.

క్రొత్తగా పై చదువుల కోసం న్యూయార్క్ వెళ్లిన రోజుల్లో అతనికి అమెరికా స్వర్గంలా కనిపించింది. ఇంద్రుడు తారసపడలేదు. కానీ ఒకరిద్దరు అప్సరసలు మాత్రం ఓ కొట్టారు. సురాపానం సరే! ఉండనే ఉంది. మరి స్వర్గం ఎక్కడో ఉంటుందేంటి?!

తారసపడిన దేవతా స్త్రీలలో ఒక పడుచుది; "నరుడా! భారతపుత్రుడా! నువ్వంటే నా కిష్టం!" అని వెంటపడింది. మొదట్లో 'ఇదేం గోలరా బాబూ!' అని తప్పించుకో జూసినా, రాజు కొద్ది నెలల పరిచయంతో ఆ పిల్లకు బాగా దగ్గరయ్యాడు. గులాబీ పూవులాంటి ఆమె అందం, పదహారేళ్ల వయసులోనే అమృతం తాగేసి ఇక ఎదగని ఆమె వయసూ, సొగసూ, పసిమీ, మిసిమీ రాజుని ఆకర్షించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. అనతికాలంలోనే వారి పరిచయం స్నేహంగా మారి, ఆమె అతనికి బాగా సన్నిహితం అయింది. కోరి వచ్చి చేసిన స్నేహమాయే! ఆమె దగ్గరయిన కొద్దీ ఆమెది పవిత్రమైన మనసుతో కోరిన స్నేహ బంధం అని, రాజుకి అర్థం అయింది.

తను చదువుతున్న కాలేజీలోనే చదువుతున్న ఆమె పేరు 'ఏంజలీనా'. ఒంటరిగా ఉంటూ, చిన్నా చితకా ఉద్యోగాలు చేస్తూ, కొంత డబ్బు దాచుకుని మెల్లగా సెమిస్టర్లు పూర్తిచేస్తోంది. అంత తెలివైంది కాకపోవడంతో స్కాలర్‌షిప్పులు కూడా




## పోనీలే అంగీకరించింది!

మోడల్‌గా వుంటూ నటిగా మారిన నమ్రతాశిరోద్కర్, మొదట్లో శిల్పాశిరోద్కర్ చెల్లెలుగానే అందరికీ తెలుసు. ఇటీవల విడుదలై విజయఢంకా మోగించిన 'వాస్తవ్' చిత్రంతో నమ్రత అందరి దృష్టిలోనూ పడింది. "కానీ నా తొలిచిత్రం 'జబ్ ప్యార్ కిసీసే హోతా హై' అని చాలామందికి తెలియదు. ఇప్పుడు చేస్తున్న పాత్రలు చాలా ఛాలెంజింగ్‌గా వుంటున్నాయి. 'అల్‌బేలా'లో గోవిందతోటీ, 'పంఛీ'లో మనోజ్‌బాజ్‌పాయితోటీ చేస్తున్నాను. ఇంకా 'ఇత్తేఫాక్, ఐ లవ్ యూ' చిత్రాల్లో ఎక్స్‌పోజింగ్‌కూడా చేశాను. ఇవాళ ఎక్స్‌పోజింగ్ కూడా నటనలో భాగమైపోయింది. ఎవ్వరూ అందులోంచి బయటపడలేదు. నన్ను ప్రేక్షకులు సెక్సీ అంటారు గానీ ఆలా వుండటం అపరాధమేం కాదుగా! సెక్సీగా కనిపించడం చాలామందికి నచ్చుతుంది కానీ, అశ్లీలంగా వుంటే మాత్రం నేను ఆ పాత్ర చేయను!" అంటూంది నమ్రత. మరి దీనికీ, దానికీ మధ్య పెద్ద తేడా ఏం లేదుకదా! కానీ ఎక్స్‌పోజింగ్ చేస్తున్నాననైతే ఒప్పుకుంది పాపం!

ఎస్.

రావు. రాజు తెలివైన వాడవడంతో, ఉద్యోగావసరం లేకుండా, స్కాలర్‌షిప్పులతోనే చదువు సాగిపోతోంది. రాజు తెలివితేటలూ, మంచి నడవడిక మూలంగానే ఏంజలీనా అతనివైపు ఆకర్షితురాలైంది. సెలవురోజుల్లో రాజుతో బాతాఖానీ కొడుతూ ఒక్కోసారి అతని రూములోనే రోజుల పర్యంతం ఉండిపోయేది. ఇద్దరూ ఒకే మంచం మీద పడుకున్నా కామవికారేమీ కనిపించనిచ్చేదికాదు. రాజుని కూడా తన రూముకి తీసికెళ్తూండేది. వయసులో తనకంటే చిన్నదైన ఆమె చూపే మనోనిగ్రహానికి అద్భుతంగా ఫీలయ్యేవాడు రాజు. అతనితో కబుర్లు చెప్పుతూంటే యుగాలు నిముషాలుగా గడిచిపోతాయని సంతోషించేది. రాజు స్వదేశం, కుటుంబ విషయాలు, సంస్కృతి వగైరాలు




గురించి అడిగి తెలుసుకునేది. తన కుటుంబం తాలూకు విషాదగాథ వివరించిందోనాడు.

ఈనాడు ఏంజలీనా లేమిలో ఉన్నా ఒకప్పుడు వారి కుటుంబం బాగా బతికినదే! ఆమె తండ్రి ఇటలీ దేశస్తుడు. అతనిది వడ్రంగి వృత్తి. జీవన భృతి కని 'యుగాండా' సకుటుంబంగా వలస వెళ్లాడు. కడుపు చేత్తో పట్టుకుని అక్కడ చేరిన ఆమె తండ్రి దశ తిరిగి బాగా సంపాదించాడు. ముగ్గురు మొగ, ఇద్దరాడ పిల్లల సంసారంలో ఏంజలీనా కడసారపుది. ఆమె పుట్టేనాటికి తండ్రి అయిదు వందల ఎకరాల భూస్వామి. వారి తోటల్లో పండని పళ్లు లేవు. వారి సేద్యాల్లో వేయని ధాన్యాలు లేవు. పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని తండ్రి ఆ భూమిలో అయిదు పెద్ద భవంతుల్ని నిర్మించాడు.

పేదరికంలో బతికిన వాడేమో, కసిదీరా జీవితాన్ని అనుభవించసాగాడు. ఏంజలీనా ఎప్పుడూ గుర్రాల మీదనే తిరిగేది. అటువంటి ఔన్నత్యాన్ని చూసి భగవంతుడికీ కన్ను కుట్టినట్టుంది. అప్పట్లో 'యుగాండా'లో పరదేశీయుల్ని పారద్రోలే ఉద్యమం తలెత్తింది. వివిధ దేశాల నుంచి వచ్చి స్థిరపడిన వారందరూ ఎక్కడెక్కడికో చెల్లా చెదురైపోయారు. ఎదిరించి పోరాడిన వారంతా సమూలంగా నాశనం అయిపోయారు. ఏంజలీనా తండ్రి స్వదేశం వెళ్లడం ఇష్టంలేక, పూలనమ్మినచోటనే కట్టెలమ్ముకోవడం భరించలేక, తన కళ్లెదురుగానే సంపాదించిన ఆస్తి అంతా అపహరించబడుతూంటే చూసి సహించలేక, అవమానభారంతో ఆత్మహత్య చేసుకున్నారు. గత్యంతరం లేక, ప్రాణాలరచేత బట్టుకుని, తల్లీ, అయిదుగురు పిల్లలూ, కట్టుబట్టల్తో ఇటలీ చేరుకున్నారు. ఇటువంటి దయనీయ పరిస్థితుల్లో, తల్లి ఇంతటి కుటుంబ భారాన్ని ఎలాగూ మోయలేదు గనుక, పిల్లలంతా ఎవరిదారి వారు చూసుకున్నారు. ఏంజలీనా ధైర్యం చేసి అమెరికా వచ్చేసింది, కూలి పనైనా చేసి చదువుకుని ఉద్యోగంలో స్థిరపడాలనే ఉద్దేశంతో.

ఏంజలీనా చెప్పిన దయనీయమైన గాథ విన్నాక ఆమెపై జాలీ, గౌరవభావమూ ఎక్కువయ్యాయి రాజుకి. ఆమెను మనసారా ఆదరించి, అవసరమైన సమయాల్లో ఆదుకునే వాడు రాజు. ఒక స్త్రీని సాటిమనిషిగా గౌరవించే అలవాటు అలా అయింది రాజుకి. ఇదంతా ఓ సంవత్సరంపాటు మాత్రమే. ఇంతలో హ్యూస్టన్‌లో మంచి ఉద్యోగం వచ్చిందని వెళ్లిపోయింది ఏంజలీనా. తరువాత ఎప్పుడూ కలవనే లేదు.

000

చదువు పూర్తయి యు.ఎస్.లో కంప్యూటర్ ఇంజనీరుగా జాయినయ్యాడు రాజు. అక్కడ తన కొలీగ్ 'బెట్టీ' తో పరిచయం అయింది రాజుకి. బెట్టీ ధనవంతుల బిడ్డ. తండ్రి పెద్ద బిజినెస్ మాగ్నెట్. ఉబుసుపోక ఈ ఉద్యోగం చేస్తోంది తను. ఆఫీసులో ఛాటర్‌బాక్సులా వాగుతూ ఉంటుంది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ కులాసాగా ఉంటుంది. జీవితం అంటే పూలవనంలా విహార యాత్ర అని ఆమె నమ్ముతుంది. చుట్టూ ఉన్న వాళ్లలో రాజు ఆమె నెక్కువగా ఆకర్షించాడు. అతనితో పరిచయం బాగా పెరిగి రానురాను రాత్రింబగళ్లు అతనితో గడపడం అంటే ఇష్టపడేది బెట్టీ. "ఇలా తెల్లవార్లూ నాతో ఉండిపోతే నీ తల్లిదండ్రులేమీ అనరా?" అని రాజు అడిగితే, "ఏ మంటారు? ఎందుకంటారు? నా జీవితం, నా ఇష్టం?" అని దబాయించేది. అది ఆమె పెరిగిన వాతావరణ ప్రభావం. సరదాగా బీచికి షికారుకి వెళ్లినప్పుడూ, రాత్రిపూట రూములో ఇద్దరూ 'వైను' ఎంజాయి చేస్తూన్నప్పుడూ బెట్టీ తన గురించి చెబుతుండేది.

వాళ్ల పూర్వీకులు అసలు బ్రిటీషు వాళ్లు. వేల్సులో ఇప్పటికీ వాళ్లకి ఆస్తి ఉంది. మొదటినుంచీ వారిది వ్యాపారస్తుల కుటుంబం. ఆ వ్యాపారాన్ని ఇంకా అభివృద్ధి చేయాలనే తండ్రి అమెరికా మైగ్రేట్ అయ్యాడు. అమెరికాలో పుట్టి పెరిగిన ఆమె స్వతంత్ర జీవనానికి అలవాటు పడింది.

ఓ సారి సెలవుల్లో బెట్టీ రాజుని వేల్సుకి తీసికెళ్లింది. అక్కడ చిన్న ఊళ్లో తన ఎస్టేటు అంతా చూపించింది. ఆ ఊళ్లో ఓ పాతకాలపు చర్చి ఉంది. అందులోనే "పాతాళగంగ" అనిపించేంత లోతుగా ఉన్న ఓ నుయ్యి ఉంది. ఆ చర్చిలో క్రీస్తుని పూజిస్తే కోరిన కోరిక తీరు...నీ, పవిత్రమైన ఆ నూతిలోని నీరు తాగి...టువంటి జబ్బులైనా నయమవుతాయనీ అక్కడి వాళ్లంతా నమ్ముతారు. ఆ విషయమై చెప్పింది బెట్టీ రాజుతో. కాశీలో విశ్వేశ్వరుడి గుడి, గంగానది జ్ఞాపకం వచ్చాయి రాజుకి.

"అయితే మీకూ ఇలాంటి మూఢనమ్మకాలున్నాయన్న మాట! మరి ఇండియన్స్‌ని 'స్నేక్‌ఛార్మర్స్' అని ఉడికించడందేనికి?" అన్నాడు రాజు.

"అదంతా ప్రోపగాండా స్టంట్, అంతే" అంది బెట్టీ.

"నువ్వెప్పుడైనా ఇక్కడ పూజచేసి ఈ నీళ్లు

తాగావా?" అడిగాడు రాజు.

"నాకేం జబ్బు ఉందని? అయినా మన కిలాంటివి పడవు" అంది బెట్టీ.

"పోనీ, మంచి మొగుడు కావాలని మొక్కొచ్చుగా" అన్నాడు రాజు.

దానికి కొంచెం స్పందించి బెట్టీ ఇలా అంది. "చూడు రాజూ! వివాహం అంటే నాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. నేను కావాలనుకున్న గుణాలున్న మొగాడు తారసపడితే తప్ప, పెళ్లికి తొందరపడను."

"అప్పటివరకూ ఇంతేనా?" అని అడిగాడు రాజు.


"ఆహా! వివాహం వేరు, సెక్సు వేరు. నీవంటి చక్కని యువకులు చేరదీసినంత కాలం నాకేం లోటు? సంసార లంపటంలో చిక్కులనేకం" అంది బెట్టీ.

రాజు సాగదీయలేదు. ఇద్దరూ హాలీడే ముగించి న్యూయార్క్ చేరారు.

న్యూయార్క్‌లో రాజు ఉన్నంత కాలం, బుద్ధి పుట్టినప్పుడల్లా గాలి విసురులా వచ్చేస్తూండేది బెట్టీ అతని రూముకి. వచ్చిందంటే అతన్ని నానా అల్లరీ పెట్టి నవ్వించేది. ఆమె సన్నిధిలో అతడు చిన్నపిల్ల వాడైపోయేవాడు. అలా రెండేళ్లు గడిచాయి. రాజుకి ఉద్యోగం అంతగా నచ్చడం లేదు. అమెరికాలో ఒకే రకం ఉద్యోగం కాని, వ్యాపారంకాని ఎక్కువకాలం సాగించడం పురోభివృద్ధికి తార్కాణం కాదు. ఉద్యోగం మానేసి, కాలిఫోర్నియాలో స్వంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీ స్టార్టు చేశాడు రాజు. తూర్పునుంచి పడమరకి మకాం మార్చాడు. "ఈ రెండేళ్లూ నా జీవితంలో మరిచిపోలేనివి. ఎప్పుడైనా నన్ను జ్ఞాపకం చేసుకుంటూ ఉండు!" అంటూ వీడ్కోలు చెప్పింది బెట్టీ రాజుకి.

000

కాలిఫోర్నియా కొత్త పరిసరాల్లో చక్కగా ఇమిడిపోయాడు రాజు. ఓనాడు బిజినెస్ చూసుకుని అర్ధరాత్రి టైములో ఇంటికి వస్తుండగా, కారు చెడిపోయి లిఫ్టుకోసం వెయిట్ చేస్తున్న ఫ్లారెన్స్‌కి లిఫ్టు ఇవ్వడంతో వారి పరిచయం ప్రారంభం అయింది. ఆమె తనుంటున్న ఇంటికి రెండిళ్ల అవతలే ఉంటోంది. సుమారుగా తన వయసే ఉంటుంది. సుమారుగా తన వయసే ఉంటుంది. చాలా నాజూకుగా ఉంది. నెమ్మదిగా మాట్లాడుతుంది. మాటల సందర్భంలో ఆమె విడో అని తెలిసి ఆశ్చర్యపోయాడు రాజు. పెళ్లయిన రెండేళ్లలోనే భర్త కారు ప్రమాదంలో మరణించాడని చెప్పింది ఫ్లారెన్స్. తను ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నానంది. పునర్వివాహం గురించి ప్రస్తావిస్తే ముభావంగా మారి ముఖం అటు తిప్పేసుకుంది. ఆమె ప్రస్తుతం ఉన్న పరిస్థితులవల్లనో ఏమో ఫ్లారెన్స్ అంటే అమితమైన గౌరవభావం ఏర్పడింది రాజుకి. సాధారణంగా, భారతదేశంలో అయితే, అటువంటి స్త్రీ జీవితం ఛిన్నా భిన్న అయిపోతుంది. ఫ్లారెన్స్ వ్యక్తిగతంగా నిలద్రొక్కుకో గలగడానికి అక్కడి నాగరికతా, సాంఘీక పరిస్థితులే కారణం అని అర్థం చేసుకోగలిగాడు రాజు. రాకపోకలు, పరిచయం వృద్ధి కావడంతో ఫ్లారెన్స్, రాజుతో మనసువిప్పి మాట్లాడగలిగింది. ఇద్దరూ ఒక దగ్గర సమావేశమై కబుర్లు చెప్పుకునేవారు. వాటిలో ప్రపంచ రాజకీయాలనుంచీ, దేశదేశాల సంస్కృతీ, సంప్రదాయాలు, సినిమాల్లో సెక్సుదాకా ఎన్నో విషయాలు దొర్లుతుండేవి. చాలాసార్లు ఫ్లారెన్సుని, బెట్టీతో పోల్చే ప్రయత్నం చేశాడు రాజు. ఇద్దరిలోనూ ఎంత విభేదం! ఒకరు గలగలా పారే గోదారి అయితే మరొకరు ప్రశాంత మహాసముద్రం. స్థూలంగా ఆలోచిస్తే రాజు బెట్టీని ఆకర్షించాడు. ఫ్లారెన్స్ రాజుని ఆకర్షించింది.




"నా జీవితంలో చెప్పుకోదగ్గ మైలురాళ్లేమీ లేవు. నీ గురించి చెప్పు," అని అడిగిందోనాడు ఫ్లారెన్స్ రాజుని.

అప్పుడు రాజు తను భారతదేశంలో ఒక చిన్నగ్రామం అయిన 'గునుపూడి' లో పుట్టి పెరిగాననీ, బాగా వెనుకబడిన ప్రాంతం కాబట్టి అక్కడ, విమానాలు, మోటారుకార్లు వంటివి ఉండవనీ, అసలు ఇరుకుసందులే గాని రోడ్లు కూడా ఉండవనీ, ఇలా స్త్రీ,పురుషులు విచ్చలవిడిగా తిరగడం అక్కడ ఊహకు కూడా అందని విషయమనీ, వివాహాలు ఇప్పటికీ పెద్దలే నిర్ణయించి చేస్తారనీ చెప్పాడు.

"నువ్వు నన్ను కిడ్డింగ్ చేస్తున్నావు. రోడ్లు లేని ఊరు ఉంటుందా? మరి బస్సులు, కార్లు ఎలా నడుస్తాయి? ఒకరినొకరు తెలుసుకోకుండా స్త్రీ, పురుషులెలా వివాహం చేసుకుంటారు? అసలటువంటి ప్రదేశాల్లో జన జీవనం ఎలా ఉంటుంది? ఇవన్నీ నమ్మదగిన నిజాలేనా?" అని ప్రశ్నించింది ఫ్లారెన్స్.

"నేను చెప్పేవి నమ్మాలంటే నువ్వు నాతో ఇండియాకి రావాలి" అన్నాడు రాజు.

"ఈసారి నువ్వెళ్లినప్పుడు నీతో తీసికెళ్లు. నేను రెడీ!" అంది ఫ్లారెన్స్. అటువంటి అపురూపమైన దేశం చూడాలని ఉబలాటపడుతూ.

000

ఓ క్రిస్మస్ సెలవుల్లో రాజూ, ఫ్లారెన్సూ కాలిఫోర్నియా నుంచి గునుపూడి వెళ్లారు. అక్కడి పరిస్థితులు కళ్లారా చూశాక రాజు చెప్పిన దాంట్లో అతిశయోక్తి ఏమీ లేదని తెలుసుకుంది ఫ్లారెన్స్. అక్కడామె ప్రత్యేకంగా గమనించినవి ప్రజల అమాయకత్వం, అల్పజ్ఞత. కాని అంతలోనే వారు ప్రకృతికి దగ్గరగా ఉంటున్నారనే ఆనందం. నూతిలో నీరు తోడుకొని స్నానం, చెట్టుకాయ స్వయంగా కోసుకుని తినడం, ముఖ్యంగా వాతావరణ కాలుష్యం లేకపోవడం అన్నీ ఆమె నెంతగానో ఆకర్షించాయి. మళ్లీ అక్కడివారి ఆర్థిక పరిస్థితుల్ని చూశాక, ఎన్ని అంతర్జాతీయ ప్రణాళికలు వారిని మెరుగు పరచగలవన్న ప్రశ్న. మనసులో విషాదం. ఇలా ఊగిసలాడేది ఆమె

మనసు.

ఓనాడు రాజు ఫ్లారెన్స్‌ని వాళ్ల మామిడితోటలోకి తీసికెళ్లాడు. చక్కగా కొత్త చిగుళ్లు వేసి కొన్ని చెట్లు నిండుగా పూసి ఉన్నాయి. కోయిలొకటి పంచమస్వరాన పాడింది. సంక్రాంతికి ముందు రోజులు కావడం వల్ల కొన్ని చెట్లు అప్పుడే 'శంకుపూస' లంతేసి కాయలు దింపాయి. అలా కలకల్లాడే ఆ తోట రాబోయే వసంతానికి వెల్‌కమ్ చెప్పుతున్నట్టుంది. దాని అందాన్ని చూసి ముగ్ధురాలై, ఆ రోజంతా అక్కడే ఉండిపోదాం అని మారాము చేసింది ఫ్లారెన్స్. ఆ రాత్రికి వారు ఓ బంగినపల్లి మామిడిచెట్టు క్రింద దుప్పటీ పరుచుకుని నిద్ర చేశారు. ఫ్లారెన్స్‌కి అదొక అనిర్వచనీయమైన అనుభూతి. జన్మ తరించిందనే సంతృప్తి.

సెలవులు పూర్తయి, గునుపూడి నుంచి కాలిఫోర్నియా తిరిగి వెళ్లిన తొమ్మిదినెలలకి చక్కటి మగబిడ్డని కంది ఫ్లారెన్స్. వాడు "బంగినపల్లి మామిడిపండు"లా ఉన్నాడు. తనే తొందరపడకుండా ఉండవలసింది అని రాజు మనసులో మధనపడ్డాడు. ఇదొక సమస్య అయితే దానికి తరుణోపాయం ఏమిటి? అని ఆలోచించసాగాడు. ఓ శుభముహూర్తాన ఫ్లారెన్స్ తీసుకున్న నిర్ణయం దీనిని మంచువిడినట్టుగా పరిష్కరిస్తుందని ఊహించలేకపోయారు.


"రాజూ! నీతో గడిపిన ఈ కొద్ది సంవత్సరాలూ నాలో మధురానుభూతుల్ని నింపేశాయి. దీనికి నిదర్శనంగా ఈ నా బాబుని అల్లారుముద్దుగా పెంచుకుంటాను. నీపైనా, నీదేశం పైనా, నాకు గౌరవమైన అభిప్రాయం ఉంది. నీ వయసు ముదరకముందే, నీ సంప్రదాయంలో పెళ్లిచేసుకుని ఒకింటి వాడవుకా. ఇకపై మనం మంచి స్నేహితుల్లాగా మిగిలిపోదాం!" అని తన అభిప్రాయం చెప్పింది.

000

అనుకోకుండా తన సమస్యని తానుగా పరిష్కరించడమేకాకుండా, 'పెళ్లిచేసుకు సుఖపడమ'ని ఫ్లారెన్స్ ఇచ్చిన సలహా సురేకారంలా పనిచేసింది రాజు మనసుమీద. ఇంతటి జీవిత సత్యాన్ని వ్యాపారంలోపడి, విస్మరించినందుకు తనను తానే తిట్టుకున్నాడు, ఇహ ఆలస్యం చేయకుండా ఇంటికి ఉత్తరం రాశాడు. రెండు నెలల్లో రాబోతున్నాననీ, తన వివాహానికి పేపర్లో ప్రకటన ఇచ్చి, కొన్ని ఆఫర్లు రెడీగా ఉంచమనీ దాని సారాంశం.

రాజు ఇండియా చేరుకునేసరికి, వందలకొద్దీ వచ్చిన అప్లికేషన్లనుంచి కొన్ని సంబంధాలు ఎంపికచేసి ఉంచారు ఇంటివాళ్లు. అన్ని విధాలా బాగున్న సంబంధం ఒకటి నిశ్చయించి, వివాహం చేసుకుని భార్యతో సహా కాలిఫోర్నియా తిరిగి వచ్చాడు రాజు. ఆమె పేరు సుజాత. చక్కగా చదువుకున్నది. త్వరలోనే భర్త ఆదరాభిమానాన్ని సంపాదించింది.

అనుకోకండా ఓ నాడు ఫ్లారెన్స్ వచ్చింది. తను మళ్లీ పెళ్లిచేసుకుందిట. "నీ పెళ్లాం ఎంత అందంగా ఉంటుందో చూసి పోదామని వచ్చాను" అంది. సుజాత అందాన్ని చూసి, "భారతీయులది హెవెన్లీ బ్యూటీ" అని పొగిడింది. "నీ సెలక్షన్ బాగుంది" అంది. "బాబూ చక్కగా పెరుగుతున్నాడనీ, "ఓనాడు తీసుకొచ్చి చూపిస్తా" ననీ చెప్పింది. రాజు గుండెలు గుభిల్లుమన్నాయి. సుజాత కింతవరకూ ఈ విషయం తెలియదు. సమయం చూసుకుని ఫ్లారెన్స్‌ని ప్రాధేయపడ్డాడు. ఎంతటి విశాల హృదయమైనా, సుజాత ఈ పచ్చి నిజాన్ని జీర్ణించుకోలేకపోవచ్చుననీ, రక్తంలో గూడుకట్టుకుని, మనసులో అంతర్లీనంగా ప్రవహిస్తుంటే సంప్రదాయం ఇటువంటి అడ్డంకుల్ని భరించలేకపోవచ్చుననీ చెప్పాడు. రాజు ధర్మసంకటాన్ని అర్థం చేసుకున్న ఫ్లారెన్స్, 'అయితే నువ్వే ఒకసారి వచ్చి చూడు' అని చెప్పి వెళ్లిపోయింది.




000

కాలం శరవేగంతో దుసుకుపోతుంది. రాజు వ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయలుగా ఉంది. ఇద్దరు పిల్లలు పుట్టారు. పెద్దది భారతి. చిన్నవాడు విజయ్. అక్కడివాళ్లు 'విక్టర్' అని పిలుస్తారు. చూస్తుండగానే పెద్దవాళ్లయ్యారు. వయసుపైబడి, జీవితాన్ని కబళించివేస్తుంటే రాజు వ్యాపారంలో వేగం తగ్గించాడు. ఇటు కాలిఫోర్నియాలోనూ, అటు గునుపూడిలోనూ రియల్ ఎస్టేట్లు స్థాపించారు. గునుపూడిలో ఏభై ఎకరాల భూమిలో ఎగ్రికల్చరల్ ఫార్మ్ బాగా వచ్చింది. గ్లోబల్ రేట్ రేస్‌తో విసుగు పుట్టింది. లంకంత ఇంట్లో పిల్లలకీ, తనకీ, భార్యకీ వేరేవేరే గదులు. ఎవరి పనుల్లో వాళ్లు బిజీగా ఉంటారు. ఎప్పుడో వారాంతాల్లో అంతా డిన్నరు టేబిలు దగ్గర కల్సుకుంటారు. అటువంటి సందర్భాల్లోనే పిల్లలు పెద్ద వాళ్లయినట్టు గుర్తించాడు రాజు. విక్టర్ రోజుల తరబడి గర్ల్ ఫ్రెండ్స్‌తో కాలం గడుపుతుంటాడు సరే! ఈ మధ్య భారతి కూడా ఒక్కోరోజు ఇంటికి రావడంలేదు. విచ్చలవిడిగా , సర్వస్వతంత్రంగా ఉండే వాతావరణంలో పెరిగారు వాళ్లు. వయసొచ్చిన పిల్లల్ని తలిదండ్రులు బెదిరించి కట్టుబాటల్లో పెంచే దేశం కాదది. గట్టిగా ఏమైనా అంటే 'గుడ్‌బై' చెప్పేసే పరిస్థితి. అటువంటి రోజుల్లోనే ఓనాడు ప్రమాదవశాత్తూ భారతి హాండ్‌బేగ్‌లో కండోమ్స్ రాజు చూడడం తటస్థించింది. ఆ వారాంతంలో డిన్నరు టేబిల్ దగ్గర రాజు తన నిర్ణయం ఎనౌన్సు చేశాడు. వెంటనే కాలిఫోర్నియానుంచి బిజినెస్ మానేసి గునుపూడికి ప్రయాణం కడుతున్నామనీ, గునుపూడిలో పొలాలు బాగా అభివృద్ధిచేస్తే భావి జీవితం పూలపాన్పులా గడిచిపోగలదనీ అందరికీ చెప్పాడు.

రాజు ప్రయాణం ఇప్పుడు పడమర నుంచి తూర్పుకి. ■